neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 19 శనివారం సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :288 పేజీలు 12 వెల : 5/-


## సుప్రీంకోర్టుకు వెళ్లను: దానం నాగేందర్ కీలక ప్రకటన

- ప్రజాక్షేత్రంలో, ఎన్నికల్లోనే పోరాడతానని వెల్లడి
- పోరాటాల ద్వారానే ఈ స్థాయికి వచ్చానన్న దానం నాగేందర్

తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించకు లేదని ఆయన స్పష్టంశంలో తన తదుపరి నిర్ణయాన్ని వెల్ల డించారు.ఈ సందర్భంగా దాన కుంటాం. ఎలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, నాగేందర్ మాత్రం తన పోరాటాన్ని ప్రజాక్షేత్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారు.

## మీ ఆశీస్సులు నాకు కొత్త శక్తినిచ్చాయి...

- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మోదీ కృతజ్ఞతలు



- దేశవ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రధాని
- వికసిత భారత్ నిర్మాణం కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

తన పుట్టినరోజు సందర్భంగా దేశవిదేశాల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన ప్రేమ, ఆప్యాయత తనను ఎంతగానో కదిలించాయని, భారత ప్రజలకు సేవ చేసేందుకు కొత్త శక్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు."దేశవ్యాప్తంగా, ప్రపంచ నలుమూలల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరి ఆత్మీయ పదం నాకు అమూల్యమైనది. ...మిగతా 2 లో...



## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

- నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి
- కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ
- ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత
- బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు.

...మిగతా 2 లో...



## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

- టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం
- మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు
- ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
- రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం
- కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంకి మద్దతు ప్రకటించిన ఆయన.. బీజే తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

# 22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం..



- చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్
- ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం
- భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన
- క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి
- పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

**సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!**

తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం...



- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్.
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య.
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ.

# కొద్ది నెలల క్రితం కోడి చెరువు పై హడావిడి?

## పవన్ కళ్యాణ్ భూకబ్జా హంగామా?ఇప్పుడంతా ష్! గప్ చుప్?

## చెరువు మొత్తం స్వాధీనం చేసుకున్నారని విమర్శలు



కొద్ది నెలల క్రితం పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రాంతంలో కొనుగోలు చేసిన భూమికి సంబంధించి కొంతమంది తెలంగాణ వాదులు చేసిన హడావిడి మాములుగా లేదు.కొంతమంది యూట్యూబర్లు ప్రత్యేకంగా లోగోలు పట్టుకొని అక్కడికి వెళ్లారు. పవన్ కళ్యాణ్ ఆ ప్రాంతాన్ని మొత్తం కబ్జా చేశారని కోడి చెరువును మొత్తం స్వాధీనం చేసుకున్నారని విమర్శలు చేశారు.స్వయంగా ఈ వ్యవహారంలో హైడ్రా రంగనాథ్ తెరపైకి వచ్చారు. మొత్తంగా కోడి చెరువు వ్యవహారంలో జరిగిన అసలు విషయాన్నీ ఆయన వివరించారు. అక్కడ పవన్ కళ్యాణ్ ఎటువంటి కబ్జాకు పాల్పడలేదని కనీసం అసైన్డ్ ల్యాండ్ కూడా కొనుగోలు చేయలేదని అదంతా కూడా చట్టబద్ధంగా జరిగిందని క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కోడి చెరువును ఆక్రమించారని ఆరోపణలు రావడంతో తాము రంగంలోకి దిగి అసలు వాస్తవాలను తెలుసుకొనే పనిలో పడ్డామని చివరికి పవన్ కళ్యాణ్ ఎటువంటి ఆక్రమణకు పాల్పడలేదని అర్థమైందని హైడ్రా రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు.కోడి చెరువు విషయంలో పవన్ కళ్యాణ్ మీద కొంతమంది తెలంగాణవాదులు, కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఇంకా చాలామంది ఆరోపణలు చేశారు. కోడిచెరువు మొత్తం తిరిగి ఇచ్చేయాలంటూ డిమాండ్ కూడా చేశారు. తెలంగాణ గడ్డమీద అడుగుపెట్టే అధికారం పవన్ కళ్యాణ్ కు ఏ మాత్రం లేదని స్పష్టం చేశారు. పైగా అప్పట్లో పవన్ కళ్యాణ్ జనసేనకు సంబంధించి సమావేశం నిర్వహించుకుంటానని చెబితే తెలంగాణ ప్రభుత్వం కూడా అనుమతులు ఇవ్వలేదు.ఇప్పుడు కెసిఆర్ కుటుంబం ముఖ్యంగా కెసిఆర్ ఆధీనంలో వందల ఎకరాల భూమి ఉందని అసెంబ్లీలో సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ భూమిని మొత్తం సర్వే చేస్తామని కెసిఆర్ పేరు మీద పట్టా భూమి కాకుండా ఇతర భూమి కనుక సర్వేలో తేలితే అక్కడి దళితులకు ఇస్తామని ప్రకటించారు. నిన్నటి నుంచి ఎరవల్లి వ్యవసాయ క్షేత్రంలో అధికారులు భూమికి సంబంధించి సర్వే నిర్వహిస్తున్నారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ కోడి చెరువు పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేస్తేనే ఆక్రమించారని కొంతమంది తెలంగాణ వాదులు హంగామా సృష్టించారు. మరి ఇప్పుడు స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం భూమిని ఆక్రమించింది అని చెబుతున్నారు. అధికారులు సర్వే కూడానిర్వహిస్తున్నారు ఈ ప్రకారం నాడు హంగామా సృష్టించిన



తెలంగాణవాదులు ఎక్కడికి వెళ్లినట్టు తెలంగాణలో భూములు ఆక్రమించారని ప్రభుత్వం చెబుతుంటే వీరంతా ఎందుకు నోరు మూసుకున్నట్టు దీనిని బట్టి వారు ఎవరి కోసం పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని తెలంగాణ వాదులు అంటున్నారు. ఇదే సమయంలో ఆ తరహా నాయకుల మీద జనసేన నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. నాడు పవన్ కళ్యాణ్ విషయంలో తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన వారంతా ఇప్పుడు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని గుర్తు చేస్తున్నారు.

# బద్దిపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నీలగిరి వార్త

బద్దిపల్లి గ్రామానికి చెందిన సోమినేని వెంకటేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.42,500 చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బీసీ--రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేంద్రరావు సహకారంతో కోడూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చెక్కును అందించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, సీనియర్ నాయకులు సింగిరాల వెంకటస్వామి, మునిగాల శ్రీనివాస్, తాండ్ర రాజకుమార్, గారేపల్లి వెంకటేష్, ఉప్పు అంజయ్య, మసగొని శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్‌కు సహకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

### ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

నీలగిరి వార్త

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు, తేడాలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, అందజేత, విచారణ, ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యమని, ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, బిఎల్ఓ లు,



# భద్రాద్రిలో కరెన్సీ నోట్లతో గణపయ్య.. అలంకరణకు రూ.1.45 కోట్లు!

### భద్రాద్రి జిల్లా పాల్వంచలో గణపయ్యకు భారీ అలంకరణ

### రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకారం

### వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం

### మచిలీపట్నంకు చెందిన బృందంతో నోట్ల అలంకరణ

తెలంగాణవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కొలువైన గణపతి విగ్రహం విశేష అలంకరణతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బాపూజీ నగర్‌లోని గణనాథుడిని ఏకంగా రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారికి ఈ ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. వివిధ విలువలు గల కరెన్సీ నోట్లను ఉపయోగించి స్వామివారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో, గణనాథుడు 'ధనలక్ష్మీ గణపతి'గా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నానికి చెందిన మెహర్ బాబా డెకరేషన్ బృందం తమ నైపుణ్యంతో ఈ అద్భుత అలంకరణను చేపట్టింది. సుమారు కోటిన్నర రూపాయల విలువైన నోట్లతో ధగధగలాడుతున్న ఈ గణపతిని దర్శించుకునేందుకు పాల్వంచతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ అరుదైన అలంకరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

# భక్తి శ్రద్ధలతో యువత వినాయకుని సన్నిధిలో యువత భక్తిశ్రద్ధలతో పూజలు





## చిన్నపిల్లలు, యువకులు, మహిళలు వినాయకుని కండువా ధరించి పూజలు.

నీలగిరి వార్త

వినాయకుని నవరాత్రులు పురస్కరించుకొని యువతలో భక్తి పరవాసంతో నిండిపోయారు. వినాయక మండపంలోని గణనాథునికి నిత్యము పూజలతో పాటు సేవ చేస్తున్నారు. గోదావరిఖనిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుల మండపాల్లో ముఖ్యంగా యువకులు కమిటీలుగా ఏర్పడి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాధునికి యువత ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ వినాయకుని సన్నిధిలో భక్తి పాటలతో, రాత్రి సమయంలో యువకులు, పిల్లలు, మహిళలు నిత్యము భజన కార్యక్రమంలో మునిగిపోతున్నారు.

**వినాయకుని సన్నిధిలో అన్నదానములు.**

వినాయకుని సన్నిధిలో నిత్యము అన్నదానము నిర్వహిస్తున్నారు. భక్తుల వద్ద నుండి యువకులు చందాలు, అన్నదాతలను ద్వారా వినాయకుని మండపాల వద్ద భక్తులకు అన్నదానములు ఏర్పాటు చేస్తున్నారు. వినాయకుని మండపంలో వినాయకునికి వేద పండితులతో నిత్యము పూజలు చేయిస్తూ ధూప నైవేద్యాలను సమర్పిస్తున్నారు. వినాయకుని సన్నిధిలో హోమాలు, గో పూజలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. 108 రకాల ప్రసాదాలను వినాయకునికి భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నారు.

**వినాయకుని కండువాలు ధరించి.**

వినాయకుని నవరాత్రులను పురస్కరిం చుకొని చిన్నపిల్లలు, యువకులు, మహిళలు సైతం వినాయకుని కండువను ధరించి తొమ్మిది రోజులు వినాయకునికి నిత్యము పూజలు చేస్తూ వినాయకుని సన్నిధిలో ఉం టున్నారు. పాఠశాల విద్యార్థులు తమ సన్నిధి లోని వినాయకులను దర్శించుకొని పాఠశా లకు వెళ్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులు సాయంత్రం పూట పూజలు నిర్వహిస్తున్నారు.



**నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించండి.**

**గోదావరిఖని వన్టౌన్సే ఇంద్రసేనారెడ్డి.**

గోదావరిఖనిలో బుధవారం నాడు నిర్వహించు గణనాధుని నిమర్జనం సందర్భంగా యువకులు ప్రశాంతంగా నిమర్జనం నిర్వహించాలని వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వివిధ మండపాల్లో కొలువైన గణనాధుని ఉదయం నా త్వరగా పూజలు నిర్వహించి త్వరగా నిమజ్జనం జరిగే లాగా యువకులు కమిటీ సభ్యులు సహకరించాలని, ముఖ్యంగా యువకులు మద్యం సేవించి నిమర్జనంలో పాల్గొనవద్దని, నిమజ్జనం నాడు డీజే లను వినియోగించవద్దని, నిమజ్జనం చేసే సమయంలో గోదావరి నది వద్ద జాగ్రత్తలు వహించాలని, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, అలాగే నిమజ్జనం సమయంలో పోలీసులకు భక్తులు సహకరించాలని, వినాయక నిమజ్జనం నాడు యువకులు, భక్తులు ప్రశాంతంగా నిమర్జనం నిర్వహించాలని వన్టౌన్ సే ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు.

# సులభంగా.. వేగంగా.. విద్యుత్ బిల్లుల చెల్లింపు - లైన్ లో నిలబడే విధానానికి స్వస్తి

నీలగిరి వార్త

విద్యుత్ వినియోగదారులు బిల్లులను సులభంగా, వేగంగా, ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా చెల్లించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. గతంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం బిల్ కలెక్షన్ కేంద్రాలకు వెళ్లి క్యూలో నిలబడాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానంతో ఆ ఇబ్బందులకు పూర్తిగా స్వస్తి పలికారని చెప్పారు.

**రిటీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ద్వారా మరింత సులభంగా:**

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని గూగుల్ ప్లే స్టోర్ లో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఖాజ నంబర్‌ను నమోదు చేసుకుని ప్రతి నెలా బిల్లు వివరాలను తెలుసుకోవడంతో పాటు సులభంగా చెల్లించే అవకాశం ఉందని చెప్పారు. డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించడం వల్ల ప్రతి నెలా చెల్లించాల్సిన మొత్తంపై ముందస్తు సమాచారం ఫోన్ కు రావడంతో పాటు అనవసర అపరాధ రుసుములు ఉండవని, చెల్లింపుల వివరాలు డిజిటల్ గా నమోదవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.

**ఏటా 10 శాతం మేర పెరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు:**

టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించే వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. ఆసిఫాబాద్ సర్కిల్‌లో 2024-25లో 1,05,137 మంది ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించగా, 2025-26లో ఆ సంఖ్య 1,28,552కి పెరిగిందని వెల్లడించారు. వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల వారికి ఈ విధానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని,




వినియోగదారులు డిజిటల్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించాలని ఎస్ఈ కోరారు.

# ఆర్టీసీ కాలనీలో కుంకుమ పూజ కార్యక్రమం & అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా






నీలగిరి వార్త

కరీంనగర్ లోని ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా గల సీతారాంపూర్ 23వ డివిజన్ ఆర్టీసీ కాలనీ గౌడ హాస్టల్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది అంతకుముందు నిత్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ కాలనీ లో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని మధ్యాహ్నం సాయంత్రం అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు శుక్రవారం అన్నదాన వితరణ కార్యక్రమం దాతలు పాళోజు రజని లక్ష్మీకాంతం, పాళోజు విజయ్ కుమార్, దివ్య, ఆర్యన్, అంకిత, పాలోజు వినయ్ కుమార్, నాగ రాణి, ఆర్య అరవ్, నాగవరపు కళ్యాణ్, మోహన్, సుజన, రుద్రాంష్ మేధల, ఆధ్వర్యంలో జరిగింది మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు తదుపరి అన్నదాన కార్యక్రమం కొనసాగింది ఈ కార్యక్రమంలో రాచమల్ల సుగుణాకర్, మిర్యాల వెంకటరమణా రెడ్డి, పాలోజి లక్ష్మీకాంతం రావుల కిరణ్ రెడ్డి, రావుల సంపత్, కుమారస్వామి రోహిత్ కుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవం విజయవంతం

### దాతలను సన్మానించిన ఆలయ కమిటీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గురువారం 35వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శాలువలతో ఘనంగా సన్మానించారు. దేవాలయ వార్షికోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులకు ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చేపూరి భీష్మాచారి ప్రధాన కార్యదర్శి వింజమూరు బ్రహ్మాచారి ,కోశాధికారి కూరెళ్ళ ఇంద్రాచారి లు మాట్లాడుతూ వార్షికోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కూరెళ్ళ ఇంద్ర చారి, ప్రచార కార్యదర్శులు సహకార దశలు గౌరవ సలహాదారులు మహిళ భక్తురాలు తదితరులు పాల్గొన్నారు.



## చొల్లేటి భాస్కరాచారి మృతి బాధాకరం

### కీర్తిశేషులు చొల్లేటి భాస్కరాచారి సంస్మరణ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

### స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో అశ్రు నివాళులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన కీర్తిశేషులు చొల్లేటి భాస్కరాచారి మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కటికం వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి గుంటోజు వెంకటాచారి, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం గౌరవాధ్యక్షులు చేపూరి భీష్మాచారి ప్రధాన కార్యదర్శి వింజమూరి బ్రహ్మాచారి , కోశాధికారి కూరెళ్ల ఇంద్రాచారి అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అధ్యక్షులు కీర్తిశేషులు సొల్లేటి భాస్కరాచారి సంస్మరణ సభ శుక్రవారం స్థానిక సాయి శివ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే స్వర్ణకార సంఘం బ్రహ్మంగారి దేవాలయం సభ్యులు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కోసం స్వర్ణకార అభివృద్ధి కోసం బీసీ సంఘం ధార్మిక సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్రను పోషించే వ్యక్తి నేడు మన మధ్యన లేకపోవడం అత్యంత బాధాకరమని తెలిపారు .ఆయన ఎక్కడ ఉన్న ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాజుల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన గుత్త సుఖేందర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన గాజుల రాజేష్ కుమారుడు కీర్తిశేషులు గాజుల అభినయ్ రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గాజుల రాజేష్ దంపతులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు కీర్తిశేషులు గాజుల అభినయ రాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేష్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ సుధీర్ రెడ్డి మృతి బాధాకరం

**దేవరకొండ నీలగిరి వార్త**

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహా రెడ్డి కామ్రేడ్ సులోచన దంపతులు ఇకనుండి పార్టీ ఉద్యమాల్లో, పార్టీ బలోపేతానికి ముందుండి నడిపించాలని,పార్టీ పరంగా అన్ని విధాలుగా కుటుంబానికి సహకారం ఉంటుందని కుమారుణ్ణి కోల్పోయిన దుఃఖ సాగరంలో ఉండకుండా ప్రజా జీవితంలో ముందుండాలని సిపిఐ జాతీయ కార్యదర్శులు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి,కె రామకృష్ణ, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలోని నర్సింహా రెడ్డి నివాసంలో జరిగిన అమరజీవి కామ్రేడ్ పల్లా సుధీర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వారు సుధీర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...పల్లా నర్సింహా రెడ్డి సులోచన దంపతులు కుమారుణ్ణి కోల్పోవడం అత్యంత బాధాకరమని సుధీర్ మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు.ఇకనుండి నర్సింహా రెడ్డి దంపతులు ప్రజా జీవితంలో ముందుండాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.కుటుంబానికి కమ్యూనిస్ట్ పార్టీ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని అన్నారు.ఈ సంస్మరణ సభలో నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావు,జు నర్సింహా,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాలనర్సింహా, కలవేణి శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు వలమల్ల ఆంజనేయులు తదితరులున్నారు.పల్లా సుధీర్ రెడ్డి కి నివాళులు అర్పించిన మండలి చైర్మన్ గుత్తాసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి కుమారుడు అమరజీవి



కామ్రేడ్ పల్లా సుధీర్ రెడ్డి సంస్మరణ సభ శుక్రవారం స్వగ్రామం పడమటిపల్లిలో జరిగింది. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సుధీర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నర్సింహా రెడ్డి సంపతులకు ప్రఘడా సానుభూతి తెలిపారు. భగవంతుడు అన్ని విధాలుగా నర్సింహా రెడ్డి కుటుంబానికి దైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

## దాతల సహకారంతో సకల వసతులతో పడమటపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల






**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యను అభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకోవాలని పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి పూనుకున్నారు. దేవరకొండ మండలంలోని పడమటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడింది. మనం మనబడి బడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంత అభివృద్ధి సాధించగా, గ్రామ సర్పంచ్ పల్ల శ్రీకాంత్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించగా కొమ్మేపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు లోకసాని మోహన్ రెడ్డి స్మారక కళావేదిక ఏర్పాటు చేశారు. ఇవే కాక రిటైర్డ్ ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు అవసరమయ్యే వాటిని అందించారు. వీటితోపాటు పాఠశాల గోడలు మొత్తం జాతీయ నాయకుల చిత్రపటాలు, రంగురంగులతో పాఠశాల ముస్తా బయింది .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్ననాయక్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యని అభ్యసించిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ఇటీవలే కళావేదికను ఏర్పాటు చేసుకున్నామని సరస్వతి దేవి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధిస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పాఠశాలలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ విద్యార్థిని విద్యార్థులు అందించిన సహకారం మరువలేనిదని అన్ని తరగతులలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారాలు బూట్లు అందించిందని తెలిపారు. పాఠశాల పట్ల చూపిస్తున్న ఆధార అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రిటైర్డ్ ఉపాధ్యాయులు గ్రామస్తులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో పర్యాటక రంగంపై కాంపిటేషన్స్

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలోని యువ టూరిజం క్లబ్ సభ్యులకు పర్యాటక రంగంపై అవగాహన కల్పిస్తూ 2047 వికసిత్ భారత్, రైజింగ్ ఆఫ్ తెలంగాణ సాధించుటకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి విద్యాశాఖ ,పర్యాటక రంగ శాఖతో కలిసి ప్రమోషన్స్ చేస్తున్నది. ఇందులో భాగంగా పర్యాటక రంగంపై అవగాహన కలిగించుటకు జిల్లా స్థాయిలో ఐదు కేటగిరీలలో కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతున్నది. మొదటి కేటగిరిలో షార్ట్ ఫిలిం ,రీల్ కాంపిటేషన్ టూరిజం ప్రమోట్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం ,రెండవ కేటగిరీలో సాంగ్స్ ,డాన్స్ డ్రామా, స్కిట్స్ ,మూడవ కేటగిరీలో ఆర్ట్స్ మరియు క్రాఫ్స్ నాలుగవ కేటగిరీలో పర్యాటక ప్రాంతాల వద్ద ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం ,ఐదవ కేటగిరిలో పర్యాటక ప్రాంతాలలో హెరిటేజ్ వాక్,ఫుడ్ ఫెస్టివల్ విభాగాలలో నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండలో 22 -9 -2026 న జిల్లా స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించబడును అదేవిధంగా దేవరకొండ ఖిల్లా వద్ద మున్సిపల్ పార్క్ లో పాఠశాల జిల్లా స్థాయిల తేదీ 24 -09- 2026 న జరుగును. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకుకి ఎంపిక చేయబడును . కళాశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు ప్రతి ఒక్కరు తేదీ 22 -9- 2026 న ఉదయము 8:30 నిమిషాలకు రిపోర్ట్ చేయవలెను అని టూరిజం డిపార్ట్మెంట్ ఇంచార్జ్ అక్బర్ ఆలీ ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని సమాచారం కొరకు ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థులు నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు నాగార్జున కాలేజ్ ఫోన్ నెంబర్ 9985930885, 8074487020 స్కూల్ లెవెల్ సమాచారం కొరకు ఫర్హాన్ టూరిజం అడ్వైజర్ ఫోన్ నెంబర్ 9966459755 సంప్రదించవలసినదిగా మహమ్మద్ అక్బర్ అలీ జిల్లా టూరిజం మరియు ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అధికారి



తెలియపరిచినరు.

## రీ సర్వేతో రైతులకు మరింత ప్రయోజనం





### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

**నీలగిరి వార్త**

భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు.శుక్రవారం కౌటాల మండలం బారేగూడ గ్రామ శివారులో చేపట్టిన రీ సర్వే ప్రక్రియను జిల్లా భూ కొలతల అధికారి వినయ్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నక్షాలు లేని గ్రామాలలో రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని, రీ సర్వే పూర్తయితే భవిష్యత్తులో రైతుల మధ్య గట్ల తగాదాలు ఉండవని తెలిపారు. రికార్డులలో ఉన్నట్టుగానే మోకా మీద భూమి విస్తీర్ణం ఉంటుందని, ఎలాంటి భూ తగాదాలకు ఆస్కారం లేకుండా అధికారులు సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బద్దిపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నీలగిరి వార్త..**

బద్దిపల్లి గ్రామానికి చెందిన సోమినేని వెంకటేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.42,500 చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బీసీ--రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేంద్రరావు సహకారంతో కోడూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చెక్కును అందించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, సీనియర్ నాయకులు సింగిరాల వెంకటస్వామి, మునిగాల శ్రీనివాస్, తాంద్ర రాజకుమార్, గారేపల్లి వెంకటేష్, ఉప్పు అంజయ్య, మసగొని శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్‌కు సహకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి**

**నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**నీలగిరి వార్త.**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు, తేడాలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, అందజేత, విచారణ, ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యమని, ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, బిఎల్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రిలో కరెన్సీ నోట్లతో గణపయ్య.. అలంకరణకు రూ.1.45 కోట్లు!

**భద్రాద్రి జిల్లా పాల్వంచలో గణపయ్యకు భారీ అలంకరణ**

**రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకారం**

**వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం**

**మచిలీపట్నంకు చెందిన బృందంతో నోట్ల అలంకరణ**

తెలంగాణవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కొలువైన గణపతి విగ్రహం విశేష అలంకరణతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బాపూజీ నగర్‌లోని గణనాథుడిని ఏకంగా రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారికి ఈ ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. వివిధ విలువలు గల కరెన్సీ నోట్లను ఉపయోగించి స్వామివారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో, గణనాథుడు 'ధనలక్ష్మీ గణపతి'గా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నానికి చెందిన మెహర్ బాబా డెకరేషన్ బృందం తమ నైపుణ్యంతో ఈ అద్భుత అలంకరణను చేపట్టింది.సుమారు కోటిన్నర రూపాయల విలువైన నోట్లతో ధగధగలాడుతున్న ఈ గణపతిని దర్శించుకునేందుకు పాల్వంచతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ అరుదైన అలంకరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

# భక్తి శ్రద్ధలతో యువత వినాయకుని సన్నిధిలో యువత భక్తిశ్రద్ధలతో పూజలు





**చిన్నపిల్లలు, యువకులు, మహిళలు వినాయకుని కండువా ధరించి పూజలు.**

**నీలగిరి వార్త..:**

వినాయకుని నవరాత్రులు పురస్కరించుకొని యువతలో భక్తి పరవాసంతో నిండిపోయారు. వినాయక మండపంలోని గణనాథునికి నిత్యము పూజలతో పాటు సేవ చేస్తున్నారు. గోదావరిఖనిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుల మండపాల్లో ముఖ్యంగా యువకులు కమిటీలుగా ఏర్పడి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాధునికి యువత ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ వినాయకుని సన్నిధిలో భక్తి పాటలతో, రాత్రి సమయంలో యువకులు, పిల్లలు, మహిళలు నిత్యము భజన కార్యక్రమంలో మునిగిపోతున్నారు.

**వినాయకుని సన్నిధిలో అన్నదానములు.**

వినాయకుని సన్నిధిలో నిత్యము అన్నదానము నిర్వహిస్తున్నారు. భక్తుల వద్ద నుండి యువకులు చందాలు, అన్నదాతలను ద్వారా వినాయకుని మండపాల వద్ద భక్తులకు అన్నదానములు ఏర్పాటు చేస్తున్నారు. వినాయకుని మండపంలో వినాయకునికి వేద పండితులతో నిత్యము పూజలు చేయిస్తూ ధూప నైవేద్యాలను సమర్పిస్తున్నారు. వినాయకుని సన్నిధిలో హోమాలు, గో పూజలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. 108 రకాల ప్రసాదాలను వినాయకునికి భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నారు.

**వినాయకుని కండువాలు ధరించి.**

వినాయకుని నవరాత్రులను పురస్కరిం చుకొని చిన్నపిల్లలు, యువకులు, మహిళలు సైతం వినాయకుని కండువను ధరించి తొమ్మిది రోజులు వినాయకునికి నిత్యము పూజలు చేస్తూ వినాయకుని సన్నిధిలో ఉంటున్నారు. పాఠశాల విద్యార్థులు తమ సన్నిధిలోని వినాయకులను దర్శించుకొని పాఠశాలకు వెళ్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులు సాయంత్రం పూట పూజలు నిర్వహిస్తున్నారు.



**నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించండి.**

**గోదావరిఖని వన్టౌన్సే ఇంద్రసేనారెడ్డి.**

గోదావరిఖనిలో బుధవారం నాడు నిర్వహించు గణనాధుని నిమర్జనం సందర్భంగా యువకులు ప్రశాంతంగా నిమర్జనం నిర్వహించాలని వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వివిధ మండపాల్లో కొలువైన గణనాధుని ఉదయం నా త్వరగా పూజలు నిర్వహించి త్వరగా నిమజ్జనం జరిగే లాగా యువకులు కమిటీ సభ్యులు సహకరించాలని, ముఖ్యంగా యువకులు మద్యం సేవించి నిమర్జనంలో పాల్గొనవద్దని, నిమజ్జనం నాడు డీజే లను వినియోగించవద్దని, నిమజ్జనం చేసే సమయంలో గోదావరి నది వద్ద జాగ్రత్తలు వహించాలని, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, అలాగే నిమజ్జనం సమయంలో పోలీసులకు భక్తులు సహకరించాలని, వినాయక నిమజ్జనం నాడు యువకులు, భక్తులు ప్రశాంతంగా నిమర్జనం నిర్వహించాలని వన్టౌన్ సే ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు.

# సులభంగా.. వేగంగా.. విద్యుత్ బిల్లుల చెల్లింపు - లైన్ లో నిలబడే విధానానికి స్వస్తి

**నీలగిరి వార్త..**

విద్యుత్ వినియోగదారులు బిల్లులను సులభంగా, వేగంగా, ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా చెల్లించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు.గతంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం బిల్ కలెక్షన్ కేంద్రాలకు వెళ్లి క్యూలో నిలబడాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానంతో ఆ ఇబ్బందులకు పూర్తిగా స్వస్తి పలికారని చెప్పారు.

**రిటీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ద్వారా మరింత సులభంగా:**

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని గూగుల్ ప్లే స్టోర్ లో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఖూజ నంబర్‌ను నమోదు చేసుకుని ప్రతి నెలా బిల్లు వివరాలను తెలుసుకోవడంతో పాటు సులభంగా చెల్లించే అవకాశం ఉందని చెప్పారు.డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించడం వల్ల ప్రతి నెలా చెల్లించాల్సిన మొత్తంపై ముందస్తు సమాచారం ఫోన్ కు రావడంతో పాటు అనవసర అపరాధ రుసుములు ఉండవని, చెల్లింపుల వివరాలు డిజిటల్ గా నమోదవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.

**ఏటా 10 శాతం మేర పెరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు:**

టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించే వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. ఆసిఫాబాద్ సర్కిల్‌లో 2024-25లో 1,05,137 మంది ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించగా, 2025-26లో ఆ సంఖ్య 1,28,552కి పెరిగిందని వెల్లడించారు.వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల వారికి ఈ విధానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని,




వినియోగదారులు డిజిటల్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించాలని ఎస్ఈ కోరారు.

# ఆర్టీసీ కాలనీలో కుంకుమ పూజ కార్యక్రమం & అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా






**నీలగిరి వార్త..**కరీంనగర్ లోని ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా గల సీతారాంపూర్ 23వ డివిజన్ ఆర్టీసీ కాలనీ గౌడ హాస్టల్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది అంతకుముందు నిత్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ కాలనీ లో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని మధ్యాహ్నం సాయంత్రం అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు శుక్రవారం అన్నదాన వితరణ కార్యక్రమ ం దాతలు పాళోజు రజని లక్ష్మీకాంతం, పాళోజు విజయ్ కుమార్, దివ్య, ఆర్యన్, అంకిత, పాలోజు వినయ్ కుమార్, నాగ రాణి, ఆర్య అరవ్, నాగవరపు కళ్యాణ్, మోహన్, సుజన, రుద్రాంష్ మేధల, ఆధ్వర్యంలో జరిగింది మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు తదుపరి అన్నదాన కార్యక్రమం కొనసా గింది ఈ కార్యక్రమంలో రాచమల్ల సుగుణాకర్, మిర్యాల వెంకటరమణా రెడ్డి, పాలోజి లక్ష్మీకాంతం రావుల కిరణ్ రెడ్డి, రావుల సంపత్, కుమారస్వామి రోహిత్ కుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ లో నైలా అపార్ట్మెంట్స్ వాసుల ఆధ్వర్యంలో వినాయక పూజా కార్యక్రమాలు..

### ముఖ్య అతిథిగా హాజరైన పీ ఎ సి చైర్మన్ శేరిలింగంపల్లి ఎం ఎల్ ఏ అరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మియాపూర్ లో నైలా అపార్ట్మెంట్స్ వాసుల ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక పూజా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎం ఎల్ ఏ, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. నైలా అపార్ట్మెంట్ సభ్యులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనిన అతిథిలను శాలువాలతో సత్కరించారు.



## వికారాబాద్ మండల దివ్యాంగుల అధ్యక్షులుగా. ఆనేమ్ గణేష్

### వికారాబాద్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు. పోతురాజు సుధీర్ చేతుల మీదుగా వినతిపత్రం అందజేత

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి.**

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని 33 మున్సిపల్ వార్డు పరిధిలోని మరియు వికారాబాద్ మండల అధ్యక్షునిగా అనేమ్ గణేష్ నియమితులయ్యారు జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో నిమ్మక పత్రం అందించడం జరిగింది. వికారాబాద్ మున్సిపల్ అధ్యక్షులుగా. మండల అధ్యక్షులుగా. ఆనేమ్ గణేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరంల అవుతున్న ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు ఇచ్చిన హామీలను ఏవో ఒకటి నెరవేర్చలేరు వారు వెంటనే 6000 పింఛన్ పెంచాలని అర్హులైన వికలాంగుల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ లో కేటాయించాలని అదేవిధంగా నాలుగు శాతం రిజర్వేషన్ అమలు కావాలని 2016వికలాంగుల చట్టం కచ్చితంగా అమలు కావాలని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని బ్యాంక్ లాంగ్ ఉద్యోగాలు బర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ యొక్క అవకాశం నాకు ఇచ్చినందుకు 33 మున్సిపల్ పరిధిలో వికలాంగులందరికీ మరి జిల్లా అధ్యక్షులు పోతురాజుకు మరి మిగతా సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న . 1అబ్దుల్ సాజిద్, హన్మంత్, హన్మంత్,వేంకంట్ మల్లయ్య, నర్సిములు శంకరయ్య సత్యమ్మ. మంజుల,సార్ల లలిత తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ నైలా కమ్యూనిటీ ఉత్సవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేశ్ చతుర్థి వేడుకలు..

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ లో నైలా కమ్యూనిటీ ఉత్సవ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మధు, కార్తీక్, సుమంత్, మాధవ వర్మ తదితరులు మర్యాదపూర్వకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ని కలిసి, నైలా కమ్యూనిటీలో నిర్వహించనున్న శ్రీ వినాయక చతుర్థి మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నైలా కమ్యూనిటీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న శ్రీ వినాయక చతుర్థి మహోత్సవాలు మరియు అన్నదాన కార్యక్రమానికి హాజరై, కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా అసోసియేషన్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ్ కమిటీ నిర్వాహకులు, యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తే సహించేది లేదు: టి. రామకృష్ణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో, ఆయనపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి. డి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు.టి. రామకృష్ణ డిమాండ్ చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, ఆయన చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగ విలువలను అవమానించడమేడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, కోట్లాది అణగారిన వర్గాల ప్రజలకు హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం అందించిన మహానీయుడని రామకృష్ణ అన్నారు.ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను 'కల్పిత నాయకుడు'గా చిత్రీకరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని చరిత్ర నుంచి చెరిపివేయడం ఎవరి తరం కాదని అన్నారు.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను బాధ్యతారహితమైన అవమానకర ప్రచారాలకు ఉపయోగించరాదని, భావ ప్రకటనా స్వేచ్ఛతో పాటు ఇతరుల గౌరవం, సామాజిక సామరస్యాన్ని



కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు శాఖ సమగ్ర విచారణ జరపాలి.హమారా ప్రసాద్‌పై నమోదైన కేసులో ఆరోపణల స్వభావాన్ని సమగ్రంగా విచారించి, వర్తించే చట్టాల ప్రకార కఠిన చర్యలు తీసుకోవాలని టి. రామకృష్ణ డిమాండ్ చేశారు.దేశద్రోహం తదితర కఠిన నిబంధనలు వర్తిస్తాయా అనే అంశాన్ని చట్టపరంగా పరిశీలించాలని, నేరం రుజువైతే చట్టం ప్రకారం శిక్షిరాలని కోరారు.అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు, కులమత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.

## ఘననాతులకు ఘనంగా వీడుకోలు

### - కోకట్ వాగులో నిమజ్జనం

### - పోలీస్ భారీ బందోబస్త్





**తాండూరు, సెప్టెంబర్ 18 :**

ఘననాతులకు ఘనంగా వీడుకోలు పలికారు. ఐదు రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న వినాయకులు అట పాటలు, డిజే పాటలతో నిమజ్జణానికి బయలు దేరారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం వేడుకల్లో (నిమర్జనంలో) తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ,తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ దారసింగ్, తాండూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, హిందూ ఉత్సవ కేంద్ర సమితి గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బిర్కడ్ రఘు తదితరులు భద్రప్ప కూడలిలో ఏర్పాటు చేసిన స్వాగత మండపంలో ఘననాతులకు ఘనంగా స్వాగతంతో వీడుకోలు పలికారు. 5 రోజుల పాటు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక మండపాల అధ్యక్ష, కార్యదర్శులకు శోభయాత్రలో ఉన్న బొజ్జ గణపయ్యలకు పుష్పలతో స్వాగతం పలికారు. వినాయకులను తిలకించేందుకు పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి, పట్లోళ్ల నర్సిములు, మాజీ గ్రంధాలయ ఛైర్మెన్లు, రాజు గౌడ్, మురళి కృష్ణ గౌడ్, తాండూర్ పట్టణ ప్రెసిడెంట్ బాతుల



నాగరాజ్, కౌన్సిలర్స్ బంటు వేణుగోపాల్, అల్లాపూర్ శ్రీకాంత్, జుంటిపల్లి వెంకటేష్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

### పోలీసు సిబ్బందికి స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన సీపీ శ్రీ అంబర్ కిషోర్ ఝా

**నీలగిరి వార్త..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీ స్వయంగా భక్తులకు, పోలీసు సిబ్బందికి అన్నప్రసావ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, విధుల నిర్వహణలో పరస్పర సహకారం, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు.



## వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోస్టర్ ఆవిష్కరణ

### కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**నీలగిరి వార్త..**

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027' పోస్టర్‌ను ఆవిష్కరించారు. 15--29 ఏళ్ల యువతీ యువకులు తమ ఆలోచనలను దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.యువత ఎఎష్ఘుతీఫ్.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌లో సెప్టెంబర్ 30లోగా నమోదు చేసుకోవాలని, తెలంగాణ యువత ఈ కార్యక్రమంలో ముందంజలో ఉండేలా కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి గోలి తిరుపతి రెడ్డి, కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్, మై భారత్ వాలంటీర్ బకారం అక్షయ్ పాల్గొన్నారు.



## వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని ప్రత్యేక పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం, చాకలి మండలం చాగల్లు గ్రామంలో తెలగ కాపు సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో దర్శకుడు వి.వి. వినాయక్ సోదరుడు వైసిపి నాయకులు సురేందర్ పాల్గొని, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజల కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని కాంక్షిస్తూ, ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం, పూజలు నిర్వహించిన వినాయక స్వామి చిత్రపటాన్ని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజనగరం నియోజకవర్గ పరిశీలకులైన తోట రామకృష్ణ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.




## మట్టి తరలింపు లారీని నిలిపివేసిన టీడీపీ నేతలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తుపాకులగూడెం ప్రాంతంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారంటూ గజ్జరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు డి.శేషు, గన్నిన సత్తిబాబు లారీని నిలిపివేశారు. స్థానిక పరిశ్రమ యాజమాన్యం పోలం పుంతదారిని వాడుకుంటూ అక్రమంగా మట్టిని తరలిస్తోందని వారు ఆరోపించారు. దీనికి రెవెన్యూ అధికారుల అనుమతులు ఉన్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఈ క్రమంలోనే పైడిమెట్ట ఎత్తిపోతల పథకానికి చెందిన డి.సి (నుయ్యి) ని ధ్వంసం చేశారని, దీనిపై అధికారులెవరూ సరైన సమాధానం చెప్పడం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి పోలీసు 100 నంబరుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మరోవైపు తమ పరిశ్రమ ప్రాంగణంలో ఉన్న మట్టిని తామే తొలగించుకుంటుంటే, టీడీపీ నాయకులు అనవసరంగా వచ్చి తమ సిబ్బందిని అడ్డుకుని గొడవకు దిగారని పరిశ్రమ ప్రతినిధులు స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ వార్తకు మంచి వెడ్డింగ్స్ 4 పెట్టి ఇవ్వండి





## భక్తాంజనేయ ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో, గోదావరి తీరాన వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు టీడీపీ యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్యను ఆలయ చైర్మన్ సొలస విశ్వనాథం, సెక్రటరీ సొలస గాంధీలతో కూడిన బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది. రానున్న పుష్కరాలను పురస్కరించుకుని ఆలయానికి తరలివచ్చే వేలాది మంది భక్తులకు, ప్రయాణికులకు నిరంతర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ఆలయానికి చెందిన ఆక్రమణకు గురైన భూములను తక్షణమే పరిరక్షించాలని, ఆలయ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుండి పుష్కర ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా చొరవ చూపాలని విక్రమాదిత్యను కోరారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, ఆలయ చైర్మన్ సొలస విశ్వనాథం, సెక్రటరీ సొలస గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, సోషల్ మీడియా పే ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ఈగల్ టీమ్, సౌత్ జోన్ ఈగల్ టీమ్ మరియు బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కేశవ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం హుక్కుంపేటలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో సుమారు 250 మంది విద్యార్థులకు డ్రగ్స్ మరియు సామాజిక అంశాలపై శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల నష్టాల గురించి విపులంగా వివరించారు. గంజాయి, ఇతర డ్రగ్స్‌కు బానిసలైతే నరాల బలహీనత, జ్ఞాపకశక్తి తగ్గడం, తీవ్రమైన మానసిక ఆందోళన వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, చివరకు ఇవి ప్రాణాలకే ప్రమాద కరంగా మారుతాయని హెచ్చరించారు. ఒక్కసారి మత్తు పదార్థాల ఉచ్చులో పడితే చదువు, శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, నేరాల బాట పట్టి జీవితం పూర్తిగా నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగంలో భాగస్వాములైతే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు, ఉన్నత అవకాశాలు శాశ్వతంగా దూరమవుతాయని స్పష్టం చేశారు. దీనితో పాటు సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు, వికృత చేష్టలు గమనిస్తే వెంటనే పోలీసులను ఎలా సంప్రదించాలో, '100' లేదా '112' నంబర్లను ఉపయోగించి సమాచారం ఎలా అందించాలో వివరించారు. సైబర్ మరియు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, ఏ చిన్న అనుమానం వచ్చినా భయపడకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల జోనల్ ఇంచార్జి టి. మురళీధర్, ప్రిన్సిపాల్ జి.కె. జగన్నాథం, ఏజీఎం డి. గిరి తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్‌లో 13 సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ









### ప్రజల భాగస్వామ్యంతో గ్రామ భద్రతకు సాంకేతిక బలం

### గ్రామ పాలకవర్గం, యువత, ప్రజల చొరవకు జిల్లా ఎస్పీ అభినందనలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామంలో గ్రామ పాలకవర్గం, యువత, గ్రామ ప్రజల సమన్వయంతో ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రారంభించారు. కోనాపూర్ సర్పంచ్ ఎల్లగొని కిష్టవ్వ, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డితో కలిసి జిల్లా ఎస్పీ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం కోనాపూర్ గ్రామం తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. పోలీసులతో కలిసి ప్రజలు భద్రతా వ్యవస్థలో భాగస్వాములు కావడం ద్వారా గ్రామాల్లో నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని, ఇది ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు నేరం జరిగిన అనంతరం నిందితులను గుర్తించేందుకు మాత్రమే కాకుండా, నేరాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యగా కూడా కీలకంగా పనిచేస్తాయని ఎస్పీ తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, ముఖ్య కూడళ్లు, ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండటం వల్ల అనుమానాస్పద కదలికలను గుర్తించి నేరాలకు అడ్డుకట్ట వేయడానికి వీలవుతుందని అన్నారు. నేరం జరిగిన సందర్భంలో సీసీ కెమెరాల దృశ్యాలు పోలీసులకు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నిందితుల కదలికలు, వారి ప్రయాణ మార్గాలు, నేరానికి సంబంధించిన ఇతర వివరాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు దర్యాప్తుకు సాంకేతిక సహకారం అందిస్తాయని పేర్కొన్నారు. తద్వారా నేరాలను వేగంగా ఛేదించడంతో పాటు నిందితులను గుర్తించే పోలీసుల సామర్థ్యం మరింత బలోపేతమవుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో నిరంతర నిఘా వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ప్రజలకు మరింత భద్రతా భరోసా కలుగుతుందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా ప్రతి ఒక్కరికీ సురక్షిత వాతావరణం కల్పించడంలో సాంకేతిక నిఘా వ్యవస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. "ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారు. ప్రజలు కూడా పోలీసులతో భాగస్వాములై భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నివారణ, నిందితుల గుర్తింపు, దర్యాప్తులో సాంకేతిక ఆధారాల వినియోగం మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుంది" అని జిల్లా ఎస్పీ అన్నారు. కోనాపూర్ గ్రామం చూపిన చొరవను అభినందించిన జిల్లా ఎస్పీ , ఇతర గ్రామాల పాలకవర్గాలు, యువత, ప్రజలు కూడా కోనాపూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని తమ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు--పోలీసుల సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా కలిసినప్పుడే గ్రామాల భద్రత మరింత పటిష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి, బాన్సువాడ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్, కోనాపూర్ సర్పంచ్ ఎల్లగొని కిష్టవ్వ, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ ను అరెస్టు చేసి జైలుకు పంపిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



హమారా ప్రసాద్ ను అరెస్టు చేసి జైలుకు పంపిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బాంసెప్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోత్తోల్ల కంగారం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన అనుచిత వాక్యాలు చేసిన హమారా ప్రసాద్ ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగిందని. అమర ప్రసాద్ ఇప్పుడే కాదు మళ్ళీ ఇంకెప్పుడు కూడా అనుచితిగా వాక్యాలు చేసినచో ఇంకా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన వస్తుందని, అమర ప్రసాద్ దే కాదు ఎవరు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వాక్యాలు చేస్తే భౌతిక దాడుల్లో కూడా పాల్పడతామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర ప్రసాద్ పైన కామారెడ్డి జిల్లా నుండి మొట్టమొదటిసారిగా నిరసన మొదలైందని అన్ని మండలాల వారీగా అన్ని జిల్లాల వారీగా వారీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద నిరసన చేపట్టడం జరిగిందని వెంటనే ప్రభుత్వం గుర్తించి అమర ప్రసాద్ ను అరెస్టు చేసి రిమాండ్ రిమాండ్ కు తరలించినందుకు పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల బాబు, బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు దుబాసి నరేందర్, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంఘయ్య, భూపతి, సుధాకర్, ప్రభాకర్, శ్రీనివాస్, మోతె రవి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

## డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం సంబధిత అధికారులతో సందర్శించి పనులను పరిశీలించారు.పరిశీలన అనంతరం పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష లో ఆసుపత్రి భవన నిర్మాణం, మౌలిక వసతులు, విద్యుత్, పారిశుధ్యం తదితర పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు.
పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అందుకు ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు హరీష్చంద్ర రెడ్డి, ఈ.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, +ఔవీజ రాజకుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆనందం, ఆర్ ఌ బీ ఈఈ రాజేందర్, ఆర్డీఓ సుమ, ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సర్వాణన్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో సర్టిఫికెట్లు ప్రధానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రేమ్ హెల్పింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు సర్టిఫికెట్లు ఇవ్వడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవనీయులు శ్రీనివాస్ డి ఆర్ డి ఏ జె డి యం ఎస్ భాస్కర్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ల చేతుల మీదుగా సర్టిఫికెట్లు విధానం చేశారు ఇట్టి కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రేమ హెల్పింగ్ ట్రస్ట్ ద్వారా మహిళలు కుట్టే శిక్షణ నేర్చుకోవడం ఎంతో సంతోషించారు వారు అభివృద్ధి చెందుతూ కుటుంబానికి ఉపయోగపడాలని కోరారుఇలాగా నేర్పిస్తున్న ట్రస్ట్ చైర్మన్ ని అభినందించారు వారి చేతుల మీదుగా 20 మందికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈ సేవ కార్యక్రమాలను గవర్నమెంట్ దృష్టి కూడా తీసుకెళ్తామని చెప్పారు మరియు భాస్కర్ గారు ఎంప్లాయిమెంట్ సీనియర్ అసిస్టెంట్ మాట్లాడుతూ ప్రేమ్ హెల్పింగ్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు మా వంతు సహకారం అందిస్తామని చెప్పారు ట్రస్ట్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మేము కుట్టు శిక్షణ మరియు బ్యూటిషన్ మగ్గం నేర్పిస్తున్నామని అందరు నేర్చుకుని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ అర్గనైజర్ ఆదిత్య ట్రస్టు ఇన్చార్జి సుగుణ ట్రస్టు ట్రైనర్ గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.




# రంగసాయపేట లోని శ్రీ సాయి నగర్ కాలనీలో గణపతి నవరాత్రుల్లో భాగంగా 5వ రోజు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని రంగసాపేట శ్రీ సాయి నగర్ కాలనీ లో గణపతి నవరాత్రులు లో భాగంగా శుక్రవారం మహిళలు వైభవంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ లోని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.



# రంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్ లో.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్లో అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎర్ర ప్రియాంక వైస్ చైర్మన్ బండి జనార్దన్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ నవీన్ రాజ్ వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ డి ఎం ఓ నాగరాజు జాయింట్ సెక్రెటరీ రాము సూపర్వైజర్ గంగాధర్ మరియు కార్యక్రమంలో అధ్యక్షులు భారతి శ్రీనివాస్, కోశాధికారి మల్లూరి బాబురావు కర్ర వెంకన్న, కాసర్ల రాజుజారతి వెంకటేశ్వర్లు, బేటి అశోక్, హరి, బత్తుల నవీన్, సకినాల విజయ్, సందీప్, భేతి రాజు, రణదీప్, యోగి, రేపల్లె రాజు వ్యాపారస్తులు కార్మికులు గుమస్తాలు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు.

## డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో.

## పోచం మైదాన్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో.

## ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశాయిపేట రోడ్ వర్తక సంగం పోచమ్మ మైదానం గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో 13 సంవత్సరముల నుండి నిర్వహించబడుతున్న నిత్య అన్న ప్రసాద వితరణ నాలుగవ రోజు 15- 9- 2026 నుండి 21- 9 -2026 వరకు నిత్య అన్నదానం సుమారు రోజుకు (600) మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే 13 సంవత్సరాల నుండి మట్టి వినాయకుడిని స్థాపించడం జరుగుచున్నది ఇందులో పాల్గొన్నవారు. ప్రధాన కార్యదర్శి మీరే రౌతు విజయ భాస్కర్ రెడ్డి, కోశాధికారి సిరుపమాధవ్ కుమార్, మార్గం నాగరాజు, బంగారు కృష్ణ, కానుగంటి అశోక్, ఆడెపు ప్రశాంత్, తాళ్లపల్లి పూర్ణచంద్ర, అనపర్తి సునీల్




,వ్యాంసాని శీను, నంది శశి కుమార్, ఇనుగాల ప్రభాకర్, బొమ్మగాని రాజు ,నిజాం రఘు తదితరులు పాల్గొన్నారు.

# హై లెవల్ కమిటీ చర్చలకు పిలిచేదెన్నడు.?

## ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేదెన్నడు.?

## పాలిటెక్నిక్ జెఎసి రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ సూటిప్రశ్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్రంలో పాలిటెక్నిక్ వ్యవస్థను శక్తి శాఖలో కలుపుతూ, స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తున్నట్లు వెలువరించిన జీవో 97లో సవరణలు చేస్తామని ఇటీవల అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలంగాణ పాలిటెక్నిక్ జెఎసి రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ గుర్తుచేసారు. 97 జీవోలో అభ్యంతరాలపై చర్చించి సవరణలు చేయడం విషయమై పాలిటెక్నిక్ వ్యవస్థలోని భాగస్వాములతో చర్చలు జరిపి నివేదిక అందించాలని 30రోజుల గడువుతో ప్రభుత్వం జీవో 1239 ద్వారా నియమించిన హై లెవల్ కమిటీ నిర్ణీత కాలవ్యవధి ముగియడానికివస్తున్నా నేటికీ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ వ్యవస్థలోని భాగస్వాములతో చర్చలు జరిపి నివేదిక రూపొందించడంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మేకల అక్షయ్ కుమార్ ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం రోజున వరంగల్ ప్రభుత్వ కో-ఎడ్ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ హై లెవల్ కమిటీ నిర్లక్ష్య పనితీరుకు నిరసనగా నినాదాలు చేస్తూ ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహించారు. హై లెవల్ కమిటీ పాలిటెక్నిక్ వ్యవస్థ భాగస్వాములతో చర్చలు పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి




త్వరగా తుదినివేదిక అందజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవో 97 లో సవరణలు చేసి స్కిల్ యూనివర్శిటీలోకి శక్తి శాఖలోకి పాలిటెక్నిక్ల విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టమైన ఆదేశాలు జారీచేయాలని మేకల అక్షయ్ కుమార్ డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పాలిటెక్నిక్ వ్యవస్థ భాగస్వాములందరూ పాలిటెక్నిక్ వ్యవస్థ పరిరక్షణ కొరకు మరింత పెద్దఎత్తున ఆందోళనకు దిగుతారని ఆయన ఈ సంధర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ఓల్డ్ స్టుడెంట్ దొడ్డిపల్లి కుమార్, పేరెంట్ గాజుల విజయ్, ప్రభుత్వ కో-ఎడ్ మరియు మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు భానుప్రకాశ్, త్రిశ్, పవన్, శ్రుతి, పవిత్ర, స్పందన, కారుణ్య, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ్ రాజేష్ జన్మదిన వేడుకలు.

## మహిళలకు 500 పట్టు చీరల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, 35వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ రాజేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం అభిమానులు, స్నేహితులు, పార్టీ నాయకులు, కాలనీ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.తన జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీరామ్ రాజేష్ సుమారు 500 మంది మహిళలకు పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వీడియో ద్వారా కొండా సురేఖ శుభాకాంక్షలు
శ్రీరామ్ రాజేష్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ వీడియో సందేశం ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజేష్కు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.గజమాలతో సత్కరించి.. కేక్ కటింగ్..అనంతరం కాలనీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు శ్రీరామ్ రాజేష్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మా భూమిలో అక్రమ నిర్మాణం?

**వారసత్వ భూమిలో యథేచ్ఛగా కట్టడాలు? నిర్మాణాలు ఆపి సమగ్ర విచారణ చేయాలి.**

**అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా..? అనుమతులు ఉన్నాయా.. లేవా?**

**పట్టపగలే యథేచ్ఛగా నిర్మాణాలు.. పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది?**

**మాజీ కార్పొరేటర్ అండదండలపై స్థానికుల ఆరోపణలు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దేశాయిపేట ప్రాంతంలో ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్నా.. సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు ఉన్నాయా? లేక ఎలాంటి అనుమతులు లేకుండానే పనులు కొనసాగుతున్నాయా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### చిన్న గోడకే నానా ప్రశ్నలు..

నగరంలో ఎక్కడైనా చిన్న గోడ నిర్మించినా.. కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసినా మున్సిపల్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలపై ప్రశ్నలు వేస్తారని స్థానికులు చెబుతున్నారు. అలాంటిది పట్టపగలే పెద్ద ఎత్తున నిర్మాణ పనులు కొనసాగుతున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫిర్యాదు చేసినా.. తనిఖీ ఏదీ?

ఈ నిర్మాణాలపై స్థానికులు కొత్త అశోక్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత విభాగం సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీ చేయలేదని, నిర్మాణ పనులను నిలిపివేసే ప్రయత్నం కూడా చేయలేదని అశోక్ వాదిస్తున్నారు.
అసలు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిర్మాణ నిబంధనలు పాటిస్తున్నారా? స్థలానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

### మాజీ కార్పొరేటర్ హస్తం ఉందా?

ఈ నిర్మాణాల వెనుక ఓ మాజీ కార్పొరేటర్ హస్తం, అండదండలు ఉన్నాయన్న




ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, మాజీ కార్పొరేటర్ పాత్రపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

### అధికారుల మౌనంపై ప్రశ్నలు..

సాధారణ ప్రజలు చిన్న నిర్మాణం చేపట్టినా నిబంధనల పేరుతో ప్రశ్నించే అధికారులు.. ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదన్నదే స్థానికుల ప్రశ్న. ఫిర్యాదు అందిన తర్వాతైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు.

### "అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలి.. మాకు న్యాయం చేయాలి"

తమ స్థలంలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, భూ హక్కులకు సంబంధించిన పత్రాలను పరిశీలించి తమకు న్యాయం చేయాలని బాధితుడు కొత్త అశోక్ కోరారు. తమ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ఆపే చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని కోరారు.

### మా వారసత్వ భూమి మాదే.. నిర్మాణాలు ఆపి న్యాయం చేయాలి"

దేశాయిపేట కాపువాడలో తమ వారసత్వ భూమికి సంబంధించి కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని, తమ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని బాధితుడు కొత్త అశోక్ మీడియాకు తెలిపారు. నిర్మాణాలను వెంటనే నిలిపివేసి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

### 1953 నుంచి రికార్డుల్లో తాతల పేర్లులి

తమ తాతల ఆస్తిగా ఉన్న భూమికి సంబంధించిన రికార్డుల్లో 1953 నుంచి 2012 వరకు తమ తాతల పేర్లు ఉన్నాయని అశోక్ తెలిపారు. అయితే 2012లో కొందరి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా నమోదు చేశారని ఆయన ఆరోపించారు. 2010లో స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ఈ భూమి విషయంలో వివాదంలోకి వచ్చారని, తాను కోర్టును ఆశ్రయించి కేసులో విజయం సాధించానని అశోక్







పేర్కొన్నారు.

### రోడ్డు కోసం భూమి పోయిందంటూ..

తమ భూమిలో రోడ్డు ఏర్పాటు చేసినందుకు అప్పటి మున్సిపల్ కమిషనర్‌తో పాటు మరికొందరిపై కోర్టును ఆశ్రయించానని తెలిపారు. హైకోర్టు ద్వారా నష్టపరిహారంగా టీడీఆర్ పొందినట్లు చెప్పారు. అప్పట్లో పహాణిలో ఇతరుల పేర్లు ఉన్నప్పటికీ.. వారసత్వ భూమిగా పరిగణించి తమకే టీడీఆర్ ఇచ్చారని అశోక్ పేర్కొన్నారు.

### ముగ్గురు తహసీల్దార్లు మారినా.. న్యాయం జరగలేదంటూ!!

ఇప్పటివరకు ముగ్గురు ఎమ్మార్వోలు మారినా తమ భూమి వివాదానికి పరిష్కారం లభించలేదని అశోక్ వాపోయారు. రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి తమ భూమిపై వాస్తవాలను తేల్చాలని కోరారు.

### రివర్స్‌గా కేసు పెడతానని ఎస్సై బెదిరిస్తున్నారు.

తమ సమస్యను పరిష్కరించాల్సింది పోయి.. తనపైనే కేసు పెడతానని ఓ ఎస్సై బెదిరిస్తున్నారని అశోక్ ఆరోపించారు. పోలీసు అధికారులు కూడా తమ ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించాలని కోరారు.

### మాజీ కార్పొరేటర్‌పై ఆరోపణలు.

తమ జాగాను కూడా ఇతరుల భూమిలో కలిపి విక్రయించినట్లు ఓ మాజీ కార్పొరేటర్ పై అశోక్ ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలపై మాజీ కార్పొరేటర్ వివరణ తెలియాల్సి ఉంది. సంబంధిత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు ఉత్తర్వులు, టీడీఆర్ జారీకి సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించిన తర్వాతే వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.
"మా తాతల కాలం నుంచి ఉన్న వారసత్వ భూమిపై మాకు హక్కు ఉంది. నిర్మాణాలను వెంటనే నిలిపివేసి.. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలి" అని అశోక్ కోరారు.
అసలు ఈ నిర్మాణానికి పర్మిషన్ ఉందా?
అనుమతులు లేకుండానే నిర్మాణాలు సాగుతున్నాయా?ఫిర్యాదులు అందినా అధికారులు ఎందుకు తనిఖీ చేయలేదు?
మాజీ కార్పొరేటర్ పాత్ర ఏమిటి?
ఎవరా మాజీ కార్పొరేటర్.
ఏ డివిజన్‌లో ఈ వ్యవహారం..
అసలు తెరవెనుక ఏం జరుగుతోంది..?

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన.

**కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్పర్సన్ గుండు సుధారాణి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) చైర్పర్సన్ గా నియమించినందుకు గాను గుండు సుధారాణి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసినారు. కూడా చైర్పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం రోజున ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాదులోని అసెంబ్లీ లో గుండు సుధారాణి కలిసి ధన్యవాదాలు తెలియజేసి అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి వరంగల్ నగర అభివృద్ధి గురించి చర్చించినారు.



# పోలీసు ఉద్యోగార్ధులకు స్క్రీనింగ్ టెస్ట్ నమోదుకు నేడే చివరి తేది.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత పోలీస్ పరీక్షల కోచింగ్ అందించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు. ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం నిర్వహించబడుతుంది.నేడు (ఆదివారం)సమయం: ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకుస్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే అభ్యర్థులు కింది గూగుల్ ఫామ్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు:6 తేదీ: 19-09-2026 శనివారం రాత్రి 8 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలిజస్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించే కేంద్రాలు1. వరంగల్: జఖవీ కాలేజీ, దేశాయిపేట 2. హనుమకొండ: ూఘా కాలేజీ, రామారం 3. జనగామ: జజీ ఇంజినీరింగ్ కాలేజీ, యశ్వంతపూర్ క్రాస్ రోడ్4. పరకాల: ప్రభుత్వ జూనియర్ కాలేజీ,5. నర్సంపేట: దీ కాలేజీ, లక్నేపల్లి +శీశీస్త్రశ్రీవ చెయ్యబడింది అభ్యర్థులు గమనించగలరు.వరంగల్ పోలీస్ కమిషనరేట్

# ఘనంగా జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

నీలగిరి వార్త.

పెద్దపల్లి జిల్లా ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం మండలంలోని అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్ 14, 17 బాల, బాలిక నిర్వం సర్పంచ్ ఆరె సంతోష్ సమకూర్చారు. అనంతరం నిర్వహించిన పోటిల్లో జిల్లా స్థాయికి పతి, సత్యం రెడ్డి, వెంకటేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హెచ్ఎం, ఉపాధ్యాయులు, అధికారులకు ఆయన అభినందన తెలిపారు జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.




# అక్రమ గంజాయి సాగు భగ్నం

**పత్తి పంటలో అంతర పంటగా గంజాయి సాగు గుర్తింపు**

**400 పచ్చి గంజాయి మొక్కలు స్వాధీనం -- విలువ సుమారు రూ.12 లక్షలు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మల గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు 17.09.2026న గాంధారి పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయశాఖ విస్తరణ అధికారి సమక్షంలో అనుమానిత వ్యవసాయ భూమిని తనిఖీ చేయగా, పత్తి పంటలో అంతర పంటగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. సుమారు 400 పచ్చి గంజాయి మొక్కలను వేర్లతో సహా తొలగించి స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయశాఖ అధికారి సమక్షంలో పరిశీలించగా అవి గంజాయి మొక్కలుగా నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల అంచనా మార్కెట్ విలువ సుమారు రూ. 12,00,000/-గా ఉంది.కేసు వివరాల్లోకెళ్తే.. నిందితులు ూా-1 మంజ సోనుసింగ్, ూా-2 మంజ మద్దిబాయి ఇద్దరూ భార్యాభర్తలు. వీరు గాంధారి గ్రామానికి చెందిన లక్ష్మికి చెందిన గాంధారి శివారులోని సర్వే నంబర్ 110/ఆ 2/2లో గల 3 ఎకరాల 26 గుంటల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంటతో మిశ్రమంగా గంజాయి మొక్కలను సాగు చేశారు. వీరిద్దరూ కలిసి సుమారు 250 గంజాయి మొక్కలను నాటారు.ూా-3 బస్సి జోద్రాజ్ గాంధారి గ్రామానికి చెందిన నారాయణకు చెందిన సర్వే నంబర్ 110/అలోని 1 ఎకరం 20 గుంటల భూమిని కౌలుకు తీసుకొని, పత్తి పంటతో కలిపి సుమారు 150 గంజాయి మొక్కలను సాగు చేశాడు.వీరు ముగ్గురూ కలిసి అత్యధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో పత్తి పంటలో గంజాయి సాగు చేయాలని నిర్ణయించుకొని గంజాయి మొక్కలను సాగు చేసినట్లు విచారణలో వెల్లడైంది.ఈ అక్రమ గంజాయి సాగులో ూా1. మంజ సోనుసింగ్, ూా2. మంజ మద్దిబాయి, ూా3. బస్సి జోద్రాజ్‌లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి పాత్రపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతోంది. గంజాయి సాగులో సంభాషణలకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎల్లారెడ్డి డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



# కామారెడ్డి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 15, 16వ వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.ఆయా వార్డుల్లో ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం 15, 16వ వార్డుల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు, ముఖ్యంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ**

కామారెడ్డి పట్టణ అభివృద్ధి నా వ్యక్తిగత బాధ్యత. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తాను. అభివృద్ధి అనేది కేవలం పెద్ద ప్రాజెక్టులతోనే కాదు.. ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు మెరుగుపడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన సమయంలో ఈ ప్రాంత ప్రజలతో ఏర్పడిన అనుబంధం కారణంగా కామారెడ్డి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని షబ్బీర్ అలీ తెలిపారు.కామారెడ్డి ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇచ్చిన ప్రేమ, ఆదరణను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు. అందుకే కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, చెరువుల అభివృద్ధి, విద్య, వైద్యం, క్రీడా మౌలిక వసతులు వంటి అనేక రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తోందని షబ్బీర్ అలీ అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది.అలాగే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు మద్దతు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు ఉద్యోగ--ఉపాధి అవకాశాలు, విద్యా--వైద్య రంగాల బలోపేతం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు అని షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి పట్టణానికి అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మా దృష్టికి తీసుకురావాలి. ప్రజల మధ్యకు వచ్చి సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపించడం మా బాధ్యత. 15, 16వ వార్డుల్లో ప్రారంభించిన ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు..అని అధికారులకు సూచించారు.కామారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.కామారెడ్డి అభివృద్ధి ఆగదు.. ప్రజల సమస్యల పరిష్కారం ఆగదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కామారెడ్డిని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి పనిచేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, కౌన్సిలర్లు అంజాద్, వాజీద్, మజీద్, సిద్ధికి, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, మోహనరెడ్డి, వైద్య కిషన్, నౌసిలాల్, గణేష్ నాయక్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పున్నమి రాజేశ్వర్ వార్డ్ ప్రజలు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.







# క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా రంగం అభివృద్ధే లక్ష్యం

### ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి:

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం, స్టేడియం అభివృద్ధి పనులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం పరిశీలించారు.అధికారులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,**

క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అందుకే తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడా రంగానికి కొత్త ప్రాధాన్యత లభిస్తోందని షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు యువతకు మెరుగైన శిక్షణ, అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన వేదిక, శిక్షణ లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు.కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని కూడా ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం కృషి చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. ఇండోర్ స్టేడియం నిర్మాణంతో వివిధ క్రీడలకు ఏడాది పొడవునా శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు.కామారెడ్డి యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, కౌన్సిలర్లు అంజాద్, వాజీద్, మజీద్, సిద్ధికి, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, మోహనరెడ్డి, వైద్య కిషన్, నౌసిలాల్, గణేష్ నాయక్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పున్నమి రాజేశ్వర్ వార్డ్ ప్రజలు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.






# సదాశివ నగర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



వినాయక చవితి పండుగను శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ సూచించారు.కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో ప్రతిష్ఠించిన వినాయక స్వామివారి అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులకు వినాయక చవితి వేడుకలను సాంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా డీజే లు మరియు అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగించకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించాలని అవగాహన కల్పించారు.అలాగే నిమజ్జన ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల మధ్య శాంతి, సామరస్యం మరియు సోదరభావం.కొనసాగించే విధంగా పండుగను జరుపుకోవాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు. సదాశివనగర్ సిఐ వీరయ్య.సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్.తాడ్వాయి ఎస్సై నరేష్ .గాంధారి ఎస్సై మహేందర్ ,సదాశివనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సదాశివనగర్‌కు చెందిన రాజు గురుస్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమానికి.గ్రామ సర్పంచ్లు ,దాతలు, భక్తులు, నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలందరికీ సదాశివనగర్ పోలీస్ స్టేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి వినాయకుడికి రూ.2016 ల విరాళం: సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

**నీలగిరి వార్త:.**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొల్పిన ప్రతి వినాయకుడికి రూ. 2016/- విరాళం ఇవ్వనున్నట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. గతంలో మాదిరిగానే తన వంతుగా ఈ విరాళాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన వారందరికి ఈ చిరు కానుక అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శుక్రవారం రత్నాపూర్ గ్రామ లోని బేగంపేట ఎక్స్ రోడ్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన , రాంనగర్ లో బొడ్రాయి వద్ద, గొల్ల వాడ మీద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వృద్ధుడికి భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్

**నీలగిరి వార్త:**

వృద్ధుడి పోషణ విషయంలో అండగా ఉండి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత భరోసా ఇచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయానికి తన కుమారుడు తన పోషణ, బాగోగులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన కాగజ్ నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే వృద్ధుడి వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు.వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వృద్ధుడికి భరోసా కల్పించారు.



# కురుమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

### భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు..

**నీలగిరి వార్త:**

జమ్మికుంట పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం 13వ వార్డు ఆబాధి జమ్మికుంట మహా గణపతి వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తి శ్రద్ధలతో భక్తులు గణపతి పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అబాది జమ్మికుంట మహా గణపతి వద్ద కుల సంఘం ఆధ్వర్యంలో పూజ అనంతరం భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాలతో ఆబాది జమ్మికుంట ప్రాంతం భక్తులతో సందడిగా మారింది. ఆయా కార్యక్రమాల్లో నిర్వాహకులు, మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



## 'మిస్సింగ్ మేఘన' మూవీ రివ్యూ: సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ ఆకట్టుకుంటుందా?




ఓ యువతి అదృశ్యమవడం చుట్టూ తిరిగే కథే 'మిస్సింగ్ మేఘన'. మేఘన (అమ్ము అభిరామి) అనుకోని పరిస్థితుల్లో ఒక రోజు ఇంటికి తిరిగి రాకపోవడంతో కథ తీవ్ర రూపం దాలుస్తుంది. కూతురు కనిపించకపోయేసరికి ఆమె తండ్రి (గోపరాజు రమణ) పోలీసులను ఆశ్రయిస్తాడు. అయితే పోలీసుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో, మేఘనకు కాబోయే భర్త, ఏసీపీ అర్జున్ (కౌశిక్) స్వయంగా రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభిస్తాడు. ఈ విచారణలో భాగంగా చివరిసారిగా మేఘనను డ్రాప్ చేసిన బైక్ రైడర్ కార్తీక్ (రామ్ కార్తీక్)పై అనుమానాలు బలపడతాయి. కార్తీక్ మాత్రం తనకు మేఘనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయించినప్పటికీ, అతని గత ప్రేమకథ మరియు మేఘనతో ఉన్న కాల్ రికార్డులు కేసును మరింత సంక్లిష్టంగా మారుస్తాయి. అసలు మేఘనకు ఏమైంది? కార్తీక్‌తో ఆమెకు ఉన్న రహస్య సంబంధం ఏమిటి? ఈ మిస్సింగ్ కేసు వెనుక పెద్ద ఎత్తున నడుస్తున్న క్రైమ్ నెట్‌వర్క్ ఎవరిది? వంటి ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానమే ఈ చిత్రం.

విశ్లేషణ

దర్శకుడు వాచస్పతి ఈ సినిమాను కేవలం ఒక సాధారణ మిస్సింగ్ కేసుగా మాత్రమే కాకుండా, ప్రేమ, క్రైమ్, మర్డర్స్ మరియు డ్రగ్స్ మాఫియా వంటి పలు రకాల అంశాలను జోడించి ఒక థ్రిల్లర్‌గా మలచడానికి ప్రయత్నించారు. సినిమా ప్రథమార్థం (ఫీఅతీర్ ఝశ్రీట) పాత్రలను పరిచయం చేయడం మరియు కథను సెటప్ చేయడానికే ఎక్కువ సమయం తీసుకోవడంతో కొద్దిగా నెమ్మదిగా సాగుతుంది. అయితే, ఇంటర్వెల్ దగ్గర వచ్చే ఊహించని ట్విస్ట్ ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తుంది మరియు సినిమాపై అంచనాలను పెంచుతుంది. ద్వితీయార్థం (రావఝశీఅం ఝశ్రీట) విషయానికి వస్తే, కథ పూర్తి వేగం పుంజుకుంటుంది. కేవలం మిస్సింగ్ కేసు కాస్తా క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌గా రూపాంతరం చెంది, వరుసగా వెలుగులోకి వచ్చే రహస్యాలు ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెడతాయి. హీరో మరియు పోలీసులు కలిసి ఈ సంక్లిష్టమైన కేసును ఎలా ఛేదిస్తారనే అంశం ఆకట్టుకుంటుంది. అయితే, కొన్ని మలుపులు మరియు విలన్ ఎవరనే అంశాన్ని ముందే పసిగట్టేయవచ్చు. క్లైమాక్స్ కూడా కాస్త రెగ్యులర్ యాక్షన్ థ్రిల్లర్ ఫార్మాట్‌లోనే ముగిసినప్పటికీ, ఓవరాల్‌గా థ్రిల్లర్ జోనర్ ప్రేక్షకులను నిరాశపరచకుండా సాగుతుంది.

నటీనటులు

మేఘన పాత్రలో అమ్ము అభిరామి చాలా సహజంగా నటించింది. తన పాత్రకు తగిన క్యూట్‌నెస్‌తో పాటు, ఎమోషనల్ సన్నివేశాలలో చక్కటి అభినయం ప్రదర్శించింది. హీరో రామ్ కార్తీక్ లవ్ ఫెయిల్యూర్ యువకుడిగా, అలాగే సెకండాఫ్‌లో యాక్షన్ సీన్లలో ఎనర్జిటిక్‌గా కనిపిస్తూ తన పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. పోలీస్ ఆఫీసర్ ఏసీపీ అర్జున్‌గా నటించిన కౌశిక్ తన పాత్రకు తగిన ఇంటెన్సిటీని తీసుకువచ్చారు. తండ్రి పాత్రలో సీనియర్ నటుడు గోపరాజు రమణ అనుభవజ్ఞులైన నటనతో భావోద్వేగాలను పండించారు. అంకిత్ కొయ్య మరియు ఇతర నటీనటులు తమ పరిధి మేరకు ఆకట్టుకున్నారు.

సాంకేతిక నిపుణులు

సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచింది. రాత్రి వేళల్లో వచ్చే సన్నివేశాలు మరియు విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌కు తగ్గట్టుగా చాలా రిచ్‌గా ఉన్నాయి. పాటలు వినసొంపుగా ఉన్నప్పటికీ, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ (దీ+వీ) మరింత పదునుగా, ఉత్కంఠభరితంగా ఉంటే సినిమా అనుభూతి మరో స్థాయిలో ఉండేది. ఎడిటింగ్ విషయంలో ఫస్ట్ హాఫ్‌లో కొన్ని సాగదీత సన్నివేశాలను మరింత క్రిస్ప్‌గా కట్ చేసి ఉంటే కథనం మరింత వేగంగా సాగి ఉండేది. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా బాగున్నాయి.

## రాకా'పై పెరుగుతున్న ఆసక్తి.. '37' తర్వాత మరో క్రిప్టిక్ టీజర్!

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. సినిమా కథ, పాత్రలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నారు. తాజాగా మరో క్రిప్టిక్ టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది.సన్ పిక్చర్స్ విడుదల చేసిన ఈ వీడియోలో.. "అసాధ్యంగా అనిపించిన దానిని దాటి.. ఊహించడానికి ధైర్యం చేశాం. దాన్ని ఆర్కైవ్ చేయడానికి ధైర్యం చేశాం. రాకా: ఏ గ్లోబల్ ట్రయంఫ్" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే 'గ్లోబల్ ట్రయంఫ్' అంటే ఏంటి? సినిమాకు సంబంధించిన ఏ అంశాన్ని ఇది సూచిస్తోంది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు.ఒకరోజు ముందు మేకర్స్ విడుదల చేసిన '37' అనే సంకేతం కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు 'గ్లోబల్ ట్రయంఫ్' అనే మరో క్లూతో అసలు కథేంటన్న ఆసక్తిని మరింత పెంచారు.'రాకా' రెండు కాలాల్లో సాగే కథగా తెలుస్తోంది. ఆధునిక కాలానికి సంబంధించిన కథలో మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పురాణ వైదిక కాలానికి సంబంధించిన భాగంలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నట్లు సమాచారం. దీపిక ఓ గర్భిణి పాత్రలో కనిపించనున్నట్లు గతంలో కథనాలు వచ్చాయి. రష్మిక ఆమెకు మార్గదర్శిగా, రక్షకురాలిగా కనిపిస్తారని సమాచారం. జాన్వీ గిరిజన రాణి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్‌కు తొలి సినిమా. షారుక్ ఖాన్ కూడా అంతర్జాతీయ షెడ్యూల్‌లో కీలక అతిథి పాత్ర కోసం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం. అయితే '37'కు 'గ్లోబల్ ట్రయంఫ్'కు ఉన్న సంబంధం ఏంటన్నది మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు.




## సెన్సార్ పేరుతో గొంతు నొక్కుతున్నారు.. సీబీఎఫ్‌సీ కొత్త మార్గదర్శకాలపై భగ్గుమంటున్న సినీ లోకం




భారతదేశంలో సినిమాల సర్టిఫికేషన్ కోసం కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా సవరించిన నిబంధనలను విడుదల చేసింది. 1991 నాటి పాత మార్గదర్శకాల స్థానంలో ఈ కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చింది. అయితే, ఈ తాజా నిబంధనలపై సినీ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇది సర్టిఫికేషన్ కాదని, పూర్తిగా సెన్సార్ చేయడమేనని నెటిజన్లు, సినీ ప్రియులు మండిపడుతున్నారు.ఇక కొత్త నిబంధనల ప్రకారం.. సినిమాలలో హింస, డ్రగ్స్, ధూమపానం వంటి వాటిని ప్రోత్సహించేలా చూపకూడదు. లైంగిక దాడి దృశ్యాలను గ్రాఫిక్ రూపంలో ప్రదర్శించరాదు. మహిళలను కించపరిచేలా లేదా తక్కువ చేసి చూపేలా కంటెంట్ ఉండకూడదు. చిన్నారులు హింసకు గురయ్యే లేక హింసను ఎదుర్కొనే సన్నివేశాలపై ఆంక్షలు విధించారు. అలాగే, కోర్టుల గౌరవానికి భంగం కలిగించేలా, విదేశీ సంబంధాలను దెబ్బతీసేలా లేదా దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించేలా చిత్రాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అయితే, ఈ మార్గదర్శకాలను సినిమాను మొత్తంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు (జదీఖీజ) సూచించినప్పటికీ, ఇవి సృష్టికర్తల స్వేచ్ఛను పూర్తిగా హరిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి.ఈ నిబంధనల వల్ల భారతదేశంలో సామాజిక-రాజకీయ చిత్రాలు రావడం కష్టమని, సమాజంలో జరిగే తప్పులను ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకే వీటిని తెచ్చారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సెన్సార్ నిబంధనలు ఇలాగే కఠినంగా ఉంటే థియేటర్లకు ప్రేక్షకులు రావడం కష్టమని, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఇది పెద్ద ఎదురుదెబ్బని సినీ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పా. రంజిత్ 'వెట్టువం' ఫస్ట్ గ్లింప్స్ విడుదల.. మూడు కాలాల కథతో రాబోతున్న భారీ యాక్షన్ చిత్రం!




కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వెట్టువం'. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్స్ పతాకాలపై రూపొందిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన 'వరల్డ్ ఆఫ్ వెట్టువం' పరిచయ వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఆర్య, శోభితా ధూళిపాళ్ల మరియు వి.ఆర్. దినేష్ ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రంపై ప్రస్తుతం భారీ అంచనాలు నెలకొన్నాయి.పురాతన కాలం, సమకాలీన కాలం మరియు భవిష్యత్తు అనే మూడు వేర్వేరు కాలాల నేపథ్యంలో ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ కథ సాగనుంది. ఆదికాల ప్రబల జీవన విధానం నేటి సమాజంపై చూపిన ప్రభావం, ప్రకృతిలో జరిగే పరిణామాలు మరియు భవిష్యత్తులో రాబోయే వినాశకరమైన మార్పులపై ఈ చిత్రం చర్చించనుంది. ఈ మూడు కాలాలలోనూ మానవ జాతిలో ఉండే ఆధిపత్య పోరు, పవర్ పాలిటిక్స్ మరియు "ఈ భూమిని ఎవరు ఏలాలి?" అనే ఘర్షణ చుట్టూ కథ తిరుగుతుంది. ఆహారం లేదా ఆత్మరక్షణ కోసం కాకుండా, వేర్వేరు జాతులు తాము ఏ స్థాయిలో బలశాలురమో నిరూపించుకోవడానికి చేసే పోరాటమే ఈ చిత్ర ప్రధానాంశం.పురాతన యుద్ధ కళలైన 'అడిముర్తై' మరియు సంప్రదాయ ఆత్మరక్షణ విద్యల ఆధారంగా ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి. ఇందుకోసం నటీనటులు ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నారు. చిత్రంలో జరిగే ఒక ప్రత్యేకమైన 'ఇంద్ర విశా' పోటీలో గెలిచిన వారికి అత్యున్నత నాయకత్వ పదవి దక్కుతుంది; ఆ అధికారాన్ని దక్కించుకోవడానికి నాయకులు సాగించే భీకర పోరాటం ఈ చిత్రంలో హైలైట్ కానుంది. 'సర్పట్ట పరంపరై' తర్వాత పా. రంజిత్, ఆర్య కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కావడంతో దీనిపై మరింత ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో కలైయరసన్, షైన్ టామ్ చాకో, మైమ్ గోపి, గురు సోమసుందరం, షబ్బీర్ కల్లరక్కల్, జాన్ విజయ్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు రూపేష్ షాజీ సినిమాటోగ్రఫీ, సెల్వ ఆర్‌కే ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## సీఎం విజయ్ కుమారుడి దర్శకత్వంలో సందీప్ కిషన్.. 'సిగ్మా' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం 'సిగ్మా'. ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. యాక్షన్, అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దర్శకుడిగానటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సిగ్మా', ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచింది.తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థలైన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ (కోస్తాంధ్ర, తెలంగాణ), ఎస్వీఆర్ సినిమా (సీడెడ్) దక్కించుకోవడం విశేషం.




## 'ది ప్యారడైజ్' చిత్రానికి మరో టైటిల్ పెట్టాల్సి వస్తే అది 'సమ్మక్క' : నాని

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటిసిపేటెడ్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్.అయితే ప్రమోషన్స్‌లో భాగంగా కథనాయకుడు నాని ఈ సినిమా టైటిల్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. నాని మాట్లాడుతూ.. ఒకవేళ తమ సినిమాకు 'ది ప్యారడైజ్' కాకుండా వేరే ప్రత్యామ్నాయ శీర్షిక పెట్టాల్సి వస్తే మాత్రం ఖచ్చితంగా 'సమ్మక్క' అనే టైటిల్ సరిగ్గా సరిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నాని చేసిన ఈ వ్యాఖ్యలు సినిమా సర్కిల్స్‌లో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే సమ్మక్క అనేది నాని తల్లి పాత్ర పేరు అని తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాలి. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. భారీ తారాగణంతో వస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## 'పెద్ది', 'హనుమాన్ అంశ్' చిత్రాలకు షాక్.. ఆస్కార్ బరిలో మరాఠీ సినిమా..!



భారత దేశం నుంచి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ మరాఠీ చిత్రం 'గోంధల్'(Gondhal) ఆస్కార్ 2027 బరిలో నిలిచింది. వచ్చే ఏడాది అకాడమీ అవార్డులకు ఈ సినిమా అధికారికంగా ఎంట్రీ సాధించింది. ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ 'ధురంధర్' సిరీస్, ఇటీవలే వసూళ్లలో పుంజుకున్న 'హనుమాన్ అంశ్' చిత్రాలను వెనక్కి నెట్టింది మరాఠీ థ్రిల్లర్. సంతోష్ దవాఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 99వ అకాడమీ అవార్డుల్లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ విభాగం'లో పోటీపడనుంది. ఈ విషయాన్ని భారతీయ చిత్ర సమాఖ్య శుక్రవారం వెల్లడించింది.వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డులకు భారత్ నుంచి మరాఠీ చిత్రం గోంధల్ ఎంపికైంది. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ విభాగంలో ఈ సినిమా అధికారికంగా ఎంట్రీ సాధించింది. ఆస్కార్ నామినేషన్ కోసం దేశవ్యాప్తంగా మొత్తం 33 సినిమాలు పోటీపడ్డాయి. వీటిలో 14 హిందీ సినిమాలు ఉండగా.. తెలుగు నుంచి పెద్ది, ఐరుముడి, సింగ్ గీతం, ఎగ్గాలు రిజిష్టర్ అయ్యాయి.

## కత్రినా కైఫ్‌పై ట్రోలింగ్.. మద్దతుగా నిలిచిన నటి సోనారికా

బాలీవుడ్ ప్రముఖ నటి కత్రినా కైఫ్ ప్రసవానంతరం బరువు పెరిగారంటూ సోషల్ మీడియా వేదికగా సాగుతున్న విమర్శలు, ట్రోలింగ్‌పై టాలీవుడ్, బాలీవుడ్ నటి సోనారికా భదోరియా తీవ్రస్థాయిలో స్పందించారు. మాతృత్వం పొందిన మహిళల శరీరంలో వచ్చే సహజ సిద్ధమైన మార్పులను ప్రశ్నించడం, వారి రూపాన్ని బట్టి విమర్శించడం అత్యంత విచారకరమని, గుర్తింపు ఉన్నప్పటికీ, ఆమె ప్రసవం తర్వాత ఎలా కనిపిస్తోంది లేదా ఎంత బరువు పెరిగింది అనే దానికంటే ఒక బిడ్డకు జన్మనివ్వడానికి ఆమె పడిన శ్రమను, గడిపిన నిద్రలేని రాత్రులను అర్థం చేసుకోవడం ముఖ్యమని చెప్పారు. మాతృత్వం కోసం సర్వస్వం త్యాగం చేయాలని కోరుకునే ఈ ప్రపంచం, ప్రసవానంతరం మహిళ శరీరం మారకూడదని ఆశించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.ఈ తరహా ట్రోలింగ్ వల్ల ప్రసవానంతరం మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందని, నెటిజన్లు కాస్త సున్నితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. 'జాదుగాడు', 'స్పీడున్నోడు', 'ఈడోరకం-ఆడోరకం' వంటి తెలుగు చిత్రాలతో గుర్తింపు పొందిన సోనారికా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.